

మూలనక్షత్రం పురస్కరించుకొని సరస్వతీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి


సరస్వతీదేవి అలంకరణలో శ్రీనగర్‌కాలనీ భ్రమరాంబ అమ్మవారు


సరస్వతీదేవీగా దర్శనమిచ్చిన అమీర్‌పేట సోనాబాయి అమ్మవారు


బంజారాహిల్స్ విజయగణపతి ఆలయంలో పూజాధికాలు అందుకుంటున్న అమ్మవారు


బోరబండ బస్తీపులో వినాయకరావునగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద వ్యాపారి వీసంశెట్టి కిరణ్ కుమార్ సహకారంతో అన్నదానం నిర్వహించారు. 2వేల మందికి అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమంలో బబ్బుగౌడ్, శివ, రాకేష్, సతీష్, మహేందర్‌గౌడ్, రాజు, సుబ్బు


బోరబండ బస్తీపు వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నవయువ నిర్మాణ్ సంస్థ వ్యవస్థాపకుడు వి.నవీన్ యాదవ్


దుర్గాదేవికి పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ పి.రాధారెడ్డి, పి.వి.రవిశేఖర్‌రెడ్డి దంపతులు


శ్యామ్‌లాల్ బిల్డింగ్‌లోని వేంకటేశ్వర ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న మహిళలు

సరస్వతీ నమస్తుభ్యం

బంజారాహిల్స్/వెంగళరావునగర్/బోరబండ/యూసుఫ్‌గూడ/బేగంపేట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): దేవీ శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం మూలనక్షత్రం సందర్భంగా అమ్మవారు సరస్వతీదేవీగా దర్శనమిచ్చారు. ఆలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికి సరస్వతీదేవి అలంకరణ చేశారు.


జీటీఎస్ కాలనీలోని శీతల భవానిమాత అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ ఎం.రామకృష్ణారావు, చిత్రంలో ఈఓ గుమ్మడిదల సుధాకర్, తదితరులు


యూసుఫ్‌గూడ బస్తీ నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ నేత వి. నవీన్ యాదవ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ప్యాడ్‌లను అందజేశారు

కమనీయం శ్రీవారి కల్యాణం


వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

బంజారాహిల్స్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం శ్రీవారి కల్యాణం కనుల పండువగా జరిగింది. పెళ్లి దుస్తుల్లో ఉన్న దేవతా విగ్రహాలకు ఎదుర్కోళ్లు, ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అర్చకులు, వేద పండితులు కల్యాణం నిర్వహించారు. ఈ వేడుకను చూసేందుకు భక్తులు భారీగా తరలొచ్చారు. సాయంత్రం గరుడ వాహనసేవ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్ శర్మ, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అర్జున్‌యాదవ్, సభ్యులు పాల్గొన్నారు.


కళ్యాణ్‌నగర్ వెంచర్ త్రీలో ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

ప్రజాభివృద్ధి కోసమే సంక్షేమ పథకాలు

ఎర్రగడ్డ/బోరబండ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రజలు అభివృద్ధి చెందడానికే పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం ఎర్రగడ్డ డివిజన్‌లోని కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీలో ఇందిరమ్మ క్యాంటీన్‌ను ఆయన మేయర్ గద్వాల విజయలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ క్యాంటీన్ల ద్వారా పేదలకు కేవలం రూ. 5కే టిఫిన్, మధ్యాహ్నం భోజనం రూ. 5కే లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి దూడల రవి గౌడ్, నాయకులు రమేష్ నాయక్, నరేష్, వెంకట్‌రెడ్డి, కోటేశ్వరరావు పాల్గొన్నారు. కార్మికనగర్ కూడలిలో ఇందిరమ్మ క్యాంటీన్‌ను సర్కిల్-19 ఉప కమిషనర్ జి.రజనీకాంత్‌తో కలిసి రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సి.ఎన్.రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు చేరువలో ప్రజాప్రభుత్వం అనడానికి ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

నవంబరు 7న
ది ఫేస్ ఆఫ్ ది ఫేస్‌లెస్ సినిమా విడుదల

పంజాగుట్ట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): దివ్యవాణి సోషల్ కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో ది ఫేస్ ఆఫ్ ది ఫేస్‌లెస్ సినిమాను నవంబరు 7న తెలుగు రాష్ట్రాల్లోని 50 థియేటర్లలో విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో దివ్యవాణి సోషల్ కమ్యూనికేషన్స్ సీఈఓ డాక్టర్ ఐ.లూర్దురాజ్ ఎస్.జె, ప్రోగ్రామ్ డైరెక్టర్ ఫాదర్ అనకర్ల ప్రశాంత్, ఫిలిం మేకర్, డిస్ట్రిబ్యూటర్ కృష్ణమోహన్‌తో కలిసి రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడారు. సిస్టర్ రాణి మారియా నిజ జీవిత కథ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందించినట్లు తెలిపారు. తెలుగులోకి డబ్ చేయడం జరిగిందని డాక్టర్ ఐ.లూర్దురాజ్ ఎస్.జె తెలిపారు.


హుస్సేన్‌సాగర్ వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

హుస్సేన్ సాగర్ తీరం వద్ద బతుకమ్మ సంబురాలు

ఖైరతాబాద్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): బతుకమ్మ పండుగ మంగళవారం అని ప్రభుత్వం తరపున ఏర్పాట్లు చేయకపోయినా చాలామంది పీవీ నరసింహారావు విగ్రహం వద్ద, గంగమ్మ ఆలయం వద్దకు వచ్చారు. చివరిసారిగా బతుకమ్మ ఆడి నిమజ్జనాలు చేశారు. పోలీసులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో బతుకమ్మలతో వచ్చిన మహిళలు ఇబ్బందులు పడ్డారు. గంగమ్మ ఆలయం వద్ద స్థలం లేకపోవడం, రోడ్డుపై వాహనాలు వస్తుండడంతో మహిళలు అసౌకర్యానికి గురయ్యారు. కొందరు మహిళలు బతుకమ్మలు ఆడకుండానే నిమజ్జనం చేయాల్సి వచ్చింది.


జెక్ కాలనీలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్


బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి


మధురానగర్ డి-బ్లాక్ పార్కు వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్‌ను సన్మానిస్తున్న వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్


వెంకటగిరి, శ్రీకృష్ణానగర్‌లో మహిళలకు చీరలను పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్, కుమార్తె మాగంటి అక్షర

ఒక్కేసి పువ్వేసి చందమామ

బతుకమ్మ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మధురానగర్ డి-బ్లాక్ పార్కు వద్ద నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళలకు జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపీనాథ్ బతుకమ్మ చీరలను, బహుమతులను అందజేశారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద మహిళలతో కలిసి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి బతుకమ్మ ఆడారు.

బంజారాహిల్స్/వెంగళరావునగర్/యూసుఫ్‌గూడ/ఎర్రగడ్డ/అమీర్‌పేట/బేగంపేట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి)


బతుకమ్మలతో సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ, ఖమర్ అమీద తదితరులు


నవోదయ కాలనీ గణపతి కాంప్లెక్స్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మహిళల సందడి


బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో భరతనాట్యం, కూచిపూడి నృత్యాలతో అదరగొట్టిన ఎస్ఆర్ నగర్ దివ్య కళా అకాడమీ విద్యార్థులు


ఎర్రగడ్డలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్‌రెడ్డి, మహిళా నాయకులు


యూసుఫ్‌గూడలో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు మల్లు నందిని, కంజర్ల విజయలక్ష్మి


ఎర్రగడ్డలోని జనప్రియ గ్రౌండ్స్‌లో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పాల్గొన్న మాగంటి సునీత



గచ్చిబౌలి వేదికగా వచ్చే గురువారం నుంచి జరగనున్న ప్రైమ్ వాలీబాల్ లీగ్ పోటీలకు ముఖ్యఅతిథిగా రావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని హైదరాబాద్ బ్లాక్ హాక్స్ జట్టు యజమాని కంకణాల అభిషేక్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు చిట్టి శ్రీధర్ ఆహ్వానించారు. సోమవారం బర్కత్‌పురలోని కిషన్‌రెడ్డి నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి జెర్సీని అందించారు.

నిమ్స్ ఆస్పత్రికి వీల్‌చైర్లు అందజేత

నిమ్స్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రిలోని రేడియేషన్ అంకాలజీ విభాగంలో విధులు నిర్వహించిన అప్పారి శ్రీధర్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయన నిమ్స్ ఆస్పత్రికి తన వంతు సహాయంగా వీల్‌చైర్లను సోమవారం అందజేశారు. వీల్‌చైర్లు అందజేయడం అభినందనీయమని నిమ్స్ డైరెక్టర్ ఎన్.బీరప్ప అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్, పారా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, పీఆర్వో సత్యగౌడ్, ఆర్ఎంవో సల్మాన్, రేడియాలజీ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

యుగతులసి ఫౌండేషన్ డిమాండ్‌కు తలొగ్గిన ప్రభుత్వం

ఖైరతాబాద్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): లంపి చర్మవ్యాధికి గురై గోవులు, లేగదూడలతోపాటు ఇతర మూగజీవాలు మృత్యువాత పడుతుండడంపై నిరసన వ్యక్తం చేస్తున్న యుగతులసి ఫౌండేషన్‌కు ప్రభుత్వం తరఫున హామీ లభించింది. సోమవారం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా చలో సచివాలయం పిలుపునిచ్చిన నేపథ్యంలో పలువురు గోసేవకులను పలు పోలీస్‌స్టేషన్ల పరిధుల్లో అరెస్టు చేశారు. చైర్మన్ కె. శివ కుమార్‌ను త్రిశక్తి హనుమాన్ ఆలయ కార్యాలయంలో హౌజ్ అరెస్ట్ చేసిన పోలీసులు ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకున్న విషయమై ఆయనకు సమాచారమిచ్చారు. అనంతరం శివకుమార్‌తో పాటు ప్రతినిధి బృందాన్ని సంబంధిత శాఖ ఉన్నతాధికారుల వద్దకు తీసుకెళ్లి ప్రభుత్వం చర్యలు తీసుకునే విషయమై విడుదలైన మెమోను చూపించారు. ఇది తాము సాధించిన విజయంగా యుగ తులసి ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు.

ఘనంగా సారస్-2025 ఫెయిర్

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సెర్ప్ ఆధ్వర్యంలో సోమవారం సారస్-2025 ఫెయిర్ నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ సమక్షంలో విద్యార్థులు వాణిభవానీ, తన్మయి దాసరి, లక్ష్మీవాత్సల్య, నూతన అనన్య నృత్యప్రదర్శన చేశారు. మద్దాలి ఉషాగాయత్రి ఆధ్వర్యంలో మహాగణపతిం మనసా స్మరామీ పాటకు నృత్యం చేసి ఆకట్టుకున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు

బేగంపేట, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): రాత్రివేళల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు తప్పవని సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు హెచ్చరించారు. రెండు రోజులగా సనత్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి బహిరంగంగా మద్యం తాగుతున్న పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం వారిని విడిచిపెట్టారు.

కేబీఆర్ పార్కు చుట్టూ అభివృద్ధి


స్థలాలు కోల్పోతున్న వారితో సమావేశమైన అనురాగ్ జయంతి, శ్రీనివాస్

ఖైరతాబాద్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): కేబీఆర్ పార్కు చుట్టూ చేస్తున్న అభివృద్ధి కోసం అందులోని చెట్లను ఏమాత్రం తొలగించకుండా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి తెలిపారు. సోమవారం ఆయన టౌన్‌ప్లానింగ్ విభాగం చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, జూబ్లీహిల్స్ సర్కిల్ ఉప కమిషనర్ సమ్మయ్య తదితర అధికారులతో కలిసి అక్కడి పనుల్లో స్థలాలు కోల్పోతున్న భూ యజమానులతో సమావేశమయ్యారు. పరిహారం ఇతర అంశాలపై చర్చించారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు చౌరస్తా, కేబీఆర్ పార్కు నుంచి ముగ్గా చౌరస్తా వరకు, క్యాన్సర్ ఆస్పత్రి చౌరస్తాలో స్థలాల యజమానులు సోమవారం కార్యాలయానికి వచ్చారు. పరిహారం తీసుకోని వారు దరఖాస్తు చేసుకుంటే అవసరమైన వెసులుబాటు ఇచ్చే విషయమై సూచనలు చేశారు. కాగా, 6 జంక్షన్ల విస్తరణలో దాదాపు 232 స్థలాలను సేకరించాల్సివస్తోందని అధికారులు తెలిపారు. మొత్తం 9 చౌరస్తాలలో ఈ అభివృద్ధి పనులు జరగనున్నాయని, ఈ పనుల కోసం దాదాపు వెయ్యి కోట్ల రూపాయల వరకు ఖర్చయ్యే అవకాశాలున్నాయని అధికారులు తెలిపారు. ఫ్లై ఓవర్లతోపాటు అండర్ పాస్‌లు ఇందులో ఉండనున్నాయి. పచ్చదనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేపడతామని, కొన్నిచోట్ల సెంటర్ మీడియన్ల వద్ద చెట్లను తొలగిస్తే ఆ స్థానంలో పచ్చదనం రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చేస్తామని జోనల్ కమిషనర్, అధికారులు తెలిపారు.

ప్రపంచ హృదయ దినోత్సవం


చిత్రలేఖనంలో విద్యార్థులు


బంజారాహిల్స్/నిమ్స్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రులు సోమవారం పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీ, సీపీఆర్(కార్డియో పల్మనరీ రీసస్సిటేషన్) శిక్షణ నిర్వహించారు. 'డోంట్ మిస్ ఎ బీట్, 'హెల్తీ హార్ట్, హ్యాపీ లైఫ్', 'మై హార్ట్, మై రెస్పాన్స్‌బిలిటీ' వంటి థీమ్స్‌పై విద్యార్థులు తమ సృజనాత్మకతను రంగులతో ప్రదర్శించారు. అనంతరం అపోలో కార్డియాక్ బృందం విద్యార్థులకు సీపీఆర్ ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అపోలో ఆస్పత్రుల జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతరెడ్డి మాట్లాడుతూ గుండె వ్యాధులు పెరుగుతున్న తరుణంలో చిన్న వయసు నుంచి అవగాహన కల్పించడం, సీపీఆర్ నేర్పడం వంటి అంశాలు వారికి మేలు చేస్తాయన్నారు. అపోలో తెలంగాణ రీజియన్ సీఈఓ తేజస్వీరావు వీరపల్లి మాట్లాడుతూ గుండెకు సంబంధించి ప్రతి యేడాది పరీక్షలు చేయించుకోవడంతోపాటు జీవన శైలిని మార్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంఎస్ డాక్టర్ రవీంద్రబాబు అన్నం, అపోలో సిబ్బంది పాల్గొన్నారు. నిమ్స్ ఆస్పత్రిలో 'డోంట్ మిస్ ఎ బీట్' అనే గ్లోబల్ థీమ్‌తో గుండె ఆరోగ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. నిమ్స్ ప్రాంగణం నుంచి పంజాగుట్ట ప్రధాన రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్రొఫెసర్ సాయిసతీష్, డాక్టర్ ఎం.అమరేశ్వరరావు, ప్రొఫెసర్ రామకుమారి, పారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న నిమ్స్ ఉద్యోగులు


మందులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ

సీతాఫల్‌మండీలో ఉచిత వైద్య శిబిరం

బౌద్ధనగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండీలో జీహెచ్ ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాలులో సోమవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ పాల్గొని చికిత్స చేయించుకున్న వారికి మందులను పంపిణీ చేశారు. పెడియాట్రిక్స్, ఈఎన్‌టీ, అప్తల్మాజీ, సైకియాట్రీ, డెంటల్, చర్మ, జనరల్ వైద్య పరీక్షలను నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రత్యూష, వైద్యులు శ్రీవిద్య, సౌజన్య, లోచన, ఇషితా కట్టా, మీనాక్షి, నవ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.


గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రేమ్ కిరణ్

రావణ దహనానికి ఏర్పాట్లు

తిరుమలగిరి సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): దసరా వేడుకల్లో భాగంగా రావణ దహన కార్యక్రమం నిర్వహించడానికి బొల్లారం రిసాలబజార్ సాధన మందిర్ సమీపంలోని బంగ్లా నెంబర్ 16లో ఏర్పాట్లు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, కన్స్యూమర్ ఫోరం అధ్యక్షుడు ప్రేమ్ కిరణ్ అన్నారు. బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ చింతల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. సోమవారం గ్రౌండ్‌ను పరిశీలించారు. దసరా రోజు సాయంత్రం రావణ దహనం కార్యక్రమం నిర్వహిస్తామని ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తిలకించాలని కోరారు. కార్యక్రమంలో నవీన్ తదితరులు ఉన్నారు.



అక్షరాభ్యాసం

గాంధీ ఆస్పత్రి ఎదురుగా గల జ్ఞాన సరస్వతి ఆలయంలో అక్షరాభ్యాసానికి హాజరైన చిన్నారులతో తల్లిదండ్రులు, ఆలయ ధర్మకర్త కళా వీఎస్ జనార్దన మూర్తి.
- పద్మారావునగర్, ఆంధ్రజ్యోతి


సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, కార్పొరేటర్లు చీర సుచిత్ర శ్రీకాంత్, కొంతం దీపిక


కస్తూర్బానగర్‌లో దుర్గాదేవి మండపం వద్ద పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే తలసాని, మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు



ఎంఈఎస్ క్వార్టర్స్‌లో అమ్మవారిని దర్శించుకున్న కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు బాణుక నర్మద, బీజేపీ నాయకుడు బి.ఎన్.శ్రీనివాస్


హైదర్‌బస్తీలో మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అభిషేక్, నిర్వాహకులు

జగన్మాతకు విశేష పూజలు

బౌద్ధనగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో దేవీ నవరాత్రోత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. సోమవారం బౌద్ధనగర్‌లోని కనకదుర్గ ఆలయంలో అమ్మవారు సరస్వతీ దేవీ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయంలో జరిగిన సరస్వతీ దేవీ పూజలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఆలయచైర్మన్ కొట్ట ధరణీధర్, ప్రధానార్చకులు శ్రీనివాసపంతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సవరాలబస్తీలో జైభజరంగ్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన మండపంలో స్థానికబస్తీ నాయకుడు పోగర్తి ఆదినారాయణ, ఎల్లమ్మ పూజలు చేసి, అనంతరం సుమారు పదిహేనువందల మందికి అన్నదానం చేశారు. నిర్వాహకుడు పోగర్తి సాయికృష్ణ, డాన్ తదితరులు పాల్గొన్నారు. పార్శీగుట్ట ఎఆర్‌కే నగర్‌లో తుల్జా భవానీ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో బీఆర్ఎస్ నాయకులు బెజ్జంకి రాజేష్, జలసాయియాదవ్, అజయ్, చందు, మహేశ్, ఆశుయాదవ్ తదితరులు పూజలు చేశారు. మేడిబావి ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో ముత్యాలమ్మ, పోచమ్మ అమ్మవారు సరస్వతిదేవీ అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ చైర్మన్ పరికిబండి కళాప్రకాశ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బౌద్ధనగర్ ఎల్.నారాయణనగర్‌లో ఏర్పాటుచేసిన మండపంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవిప్రసాద్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ స్వరూపగౌడ్, స్థానిక డివిజన్ అధ్యక్షుడు సాయిప్రసాద్‌గౌడ్‌లు ప్రత్యేక పూజలు చేశారు.


సరస్వతి దేవీ అలంకరణలో అమ్మవారు


ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో సరస్వతీదేవి అలంకారంలో అమ్మవారు


తుల్జా భవానీ ఫ్రెండ్స్ అసోసియేషన్ మండపాన్ని సందర్శించి పూజలు చేసిన బీఆర్ఎస్ నాయకులు


కనకదుర్గ ఆలయంలో సరస్వతిదేవీ పూజలో పాల్గొన్న భక్తులు


తుకారాంగేట్‌లోని జై దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో పాల్గొన్న భక్తులు


సవరాలబస్తీలో జైభజరంగ్ అసోసియేషన్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బస్తీ నాయకుడు ఆదినారాయణ, ఎల్లమ్మ దంపతులు


మేడిబావి ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయంలో జరిగిన కుంకుమార్చన పూజల్లో మహిళలు



బొల్లారం డౌటన్‌బజార్‌లోని హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో పూజలు చేసిన ఎస్‌బీఐ బ్యాంకు మాజీ జనరల్ మేనేజర్ పరుశ నిరంజన్ వెంకట రమణి దంపతులు, ఈఓ మహేందర్ రెడ్డి


ఎల్.నారాయణనగర్‌లో దుర్గా మండపంలో పూజలు చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవిప్రసాద్‌గౌడ్ తదితరులు


అడ్డగుట్ట శాస్త్రినగర్‌లో రుద్రవీణ మహిళా అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు


సద్దుల బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న కంటోన్మెంట్ శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్, కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్


అడ్డగుట్ట ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సీతాఫల్‌మండిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


పహాడి హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో వందల మంది మహిళలు ఆడుతున్న బతుకమ్మ


వారాసిగూడ పోచమ్మ ఆలయ వీధిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సద్దుల బతుకమ్మ సంబురాలు


బౌద్ధనగర్ కనకదుర్గ ఆలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు


అడ్డగుట్ట ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ బస్తీలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

బౌద్ధనగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో పలు ప్రాంతాల్లో సోమవారం రాత్రి సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. నామాలగుండు చౌరస్తా, చిలకలగూడ జీహెచ్ఎంసీ పార్కు, బౌద్ధనగర్ కనకదుర్గ ఆలయం, వారాసిగూడ పోచమ్మ ఆలయ వీధితో పాటు తదితర ప్రాంతాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాల్లో, బంగారు బతుకమ్మ ఉయ్యాల్లో ఆడి పాడారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి తలసాని పరామర్శ

పద్మారావునగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ నాయకులు జ్ఞానేశ్వర్‌ను మాజీ మంత్రి, సనత్‌నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. జ్ఞానేశ్వర్ ఇటీవల కింద పడిపోవడంతో గాయాలపాలయ్యారు. విషయం తెలుసుకొన్న తలసాని సోమవారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొన్నారు.

మార్వాడి విద్యా సంస్థలు వెనక్కివెళ్లాలి : పిడమర్తి

పద్మారావునగర్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): నకిలీ అనుమతి పత్రాలతో చెలామణి అవుతున్న ఉత్తర భారతదేశ మార్వాడి విద్యా సంస్థలు వెనక్కి వెళ్లిపోవాలని మార్వాడి గోబ్యాక్ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి డిమాండ్ చేశారు. బన్సీలాల్‌పేట్, పద్మారావునగర్‌లోని డాక్టర్ భాటియా మెడికల్ కోచింగ్ సెంటర్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి విద్యా సంస్థలు తెలంగాణ రాష్ట్రాన్ని వదలి వెళ్లిపోవాలని, లక్షల రూపాయల ఫీజులు వసూలుచేసి విద్యార్థులకు మెడికల్ సీటులు రాకుండా కాలయాపన చేస్తున్నారని, డాక్టర్ కావాలనుకొనే విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బొరెల్లి సురేష్, మార్వాడి గోబ్యాక్ జేఏసీ రాష్ట్ర నాయకులు పాల్వాయి విజయ్, అందె కృష్ణ, దర్శనం జాన్, నక్క మహేశ్, జోగుగణేశ్, కల్వకుర్తి శ్రీశైలం, చాగంటి శేఖర్, కిషన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు : ఎమ్మెల్యే


పోలీసు అధికారులకు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

రాంగోపాల్‌పేట్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి) : సద్దుల బతుకమ్మకు అన్నిరకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు సనత్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. 30వ తేదీన నిర్వహించనున్న సామూహిక బతుకమ్మ వేడుకల ఏర్పాట్లకై సోమవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి కర్బాలా మైదాన్ వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. బతుకమ్మల నిమజ్జనానికి వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకలకు వేలాది మంది మహిళలు, యువతులు వస్తారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి బతుకమ్మ పాటలతో ఈ ప్రాంతం కోలాహలంగా మారుతుందన్నారు. నిమ్మజనం చేసే హుస్సేన్‌సాగర్‌లోని ఘాట్‌లను శుభ్రపరిచి, లైట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీటిని అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స్ అధికారులకు, ట్రాఫిక్ మళ్లింపుకు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ బేగంపేట్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాకు నాయక్, ఈఈ సుబ్రహ్మణ్యం, వాటర్‌వర్క్స్ జీఎం వినోద్, ఆర్అండ్‌బీ ఈఈ మోహన్, శానిటేషన్ డీఈ వెంకట్, హార్టికల్చర్ అధికారి సతీష్, మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి అరుణ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, శ్రీహరి, నాగులు, లక్ష్మీపతి, శేఖర్, ప్రేమ్, కోటేశ్వర్ గౌడ్, గణేష్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నేతల మండిపాటు


మీడియాతో మాట్లాడుతున్న జమీల్ తదితర కాంగ్రెస్ నాయకులు

సికింద్రాబాద్, సెప్టెంబరు 29 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ పట్ల బీఆర్ఎస్ నేతలకు, మాజీ ప్రజాప్రతినిధులకు ఏమాత్రం అవగాహన లేదని నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు విమర్శించారు. పేదలకు ఇళ్ల నిర్మాణం, పట్టాల విషయమై అవగాహన లేమితో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలను చూస్తే జాలి వేస్తోందని వారు వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించడం ద్వారా సొమ్మొకడిది-సోకొకడిదిగా ఆ పార్టీ నేతలు విమర్శించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.జమీల్, మైనారిటీ విభాగం వైస్ చైర్మన్ సయ్యద్ సిరాజ్, ఇతర నాయకులు సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో, మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్ తదితర నేతల సహకారంతో స్థానిక శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేష్ కంటోన్మెంట్‌ను అభివృద్ధి చేస్తున్నారని, దీనిని చూసి ఓర్వలేక చౌకబారు విమర్శలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో కేవలం కమీషన్లకు కక్కుర్తి పడి డబుల్ బెడ్‌రూం ఇళ్లను పంపిణీ చేయలేకపోయారనేది యావత్ కంటోన్మెంట్ ప్రజానీకానికి తెలుసని, తాము నోరు విప్పితే ఆ పార్టీ నేతల పరువు మరింత బజారున పడుతుందని హస్తం నేతలు పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లను దివంగత శాసనసభ్యులు జి.సాయన్న, లాస్య నందితలు ఎందుకు పంపిణీ చేయలేకపోయారో వారు స్పష్టం చేసి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. కాగా నంది ఎల్లయ్య ఎంపీగా, డి.నర్సింగ్‌రావు రాష్ట్రమంత్రిగా ఉన్న సమయంలో కంటోన్మెంట్‌లోని ఆదర్శనగర్, నేతాజీనగర్, సుభాష్‌నగర్ తదితర బస్తీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకున్నదని అన్నారు. 29 ఎకరాల విస్తీర్ణంలోని ఆ బస్తీల్లో నివసిస్తున్న పేదలను రక్షణ శాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేయకుండా భూ బదలాయింపు చేయించారని చెప్పారు. నగర శివార్లలో 86 ఎకరాలను రక్షణ శాఖకు కేటాయించి, ఈ బస్తీల స్థలాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నదని తెలిపారు. ఆ స్థలాల్లో పేదలకు పట్టాలు పంపిణీ చేసినట్టు వెల్లడించారు. అలాగే రామన్నకుంట చెరువును రక్షణశాఖకు బదలాయించి, సికింద్రాబాద్ పి.జి.కళాశాలను ప్రభుత్వం తీసుకున్నదని తెలిపారు. రామన్నకుంట చెరువు ప్రక్షాళన, సుందరీకరణ పనుల పేరిట పలుమార్లు శంకుస్థాపనలు చేసి చేతులు దులుపుకున్న ఘనత బీఆర్ఎస్ పాలకులకే దక్కిందని విమర్శించారు. వచ్చే ఏడాదిలోపు కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో రామన్నకుంట చెరువును తీర్చిదిద్ది, బతుకమ్మ పండుగ అక్కడ జరిపి తీరుతామని స్పష్టం చేశారు.